

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం । 3 । జులై । 2023 । పేజీలు : 6


## బౌద్ధ క్షేత్రంను సందర్శించిన టూరిజం డైరెక్టర్



**నాగారం, జూలై02(మనం న్యూస్):** మండల పరిధిలోని ఫణిగిరి బౌద్ధ క్షేత్రాన్ని ఆదివారం పంచాయతీరాజ్, ఆర్కియాలజీ, టూరిజం డైరెక్టర్ సందీప్ సుల్తానియా సందర్శించారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫణిగిరి గ్రామంలో బౌద్ధ మ్యూజియం ఏర్పాటుకు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. త్వరలో మ్యూజియం ఏర్పాటు చేసి బౌద్ధ క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఆయన వెంట ఆర్కియాలజి డీడీలు నారాయణ, రాములునాయక్, ఏడీఏలు నాగరాజు, బుజ్జి, డీఎల్పీవో సాంబిరెడ్డి, ఎంపీవో దారా శ్రీనివాస్, సర్పంచ్ గుట్టు నర్సింహారావు, పంచాయతీ కార్యదర్శి జిందగిరి, సిబ్బంది వీరన్న, కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఎమ్మెల్యేల.. ఆత్రుత..

- గాదిరి.. దారిలోనే మరికొందరి ప్రయత్నాలు
- అత్యధిక మంది అధికార పార్టీ శాసనసభ్యులలో కనిపిస్తున్న అదే ఆసక్తి
- మంత్రి కేటీఆర్ సెగ్మెంట్‌లోకి రప్పించుకునే ప్రయత్నాలలో నిమగ్నం
- ఆయా సెగ్మెంట్‌లలో గులాబి వర్గాలలో జోరుగా చర్చ
- కొత్త ఆలోచనలకు తెరలేపిన నివేదన సభ

2 లో





**సూర్యాపేట జూలై 02 మనం ప్రతినిధిః** తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో జరిగిన ప్రగతి నివేధన సభ.... ఉమ్మడి నల్లగొండ జిల్లా అధికార పార్టీ శాసన సభ్యులలో..... కొత్త ఆలోచనలకు తెర లేపింది....... ఇప్పటికే ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు...... తమ తమ సెగ్మెంట్లలో గెలుపు ఓటములు బేరిజు వేసుకోవడం ఒక ఎత్తైతే...... అసలు అధిష్టానం నుండి టికెట్ దక్కుతుందో లేదోనని మేజారీటి ఎమ్మెల్యేల మదిలో తొలుస్తున్న ప్రశ్నగా మారింది..... ఇటి వల ముఖ్యమంత్రి కేసిఆర్ పార్టీ విసృత స్థాయి సమావేశంలో రాష్ట్రంలోని.... నియోజకవర్గాలలో ఉన్న అధికార పార్టీ ఎమ్మెల్యేల పనితీరు పట్ల ఆ సెగ్మెంట్‌లలో ప్రజల అభిష్టం ఏలా ఉందనే సర్వేల ద్వారా బిఆర్ఎస్ పార్టీ అధినేత ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు....... దీనిలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రస్తుతం కొనసాగుతున్న అధికార పార్టీ ఎమ్మెల్యేలలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తమకు అవకాశం దక్కుతుందాలేదా..... అనే సంగ్ధిద్దంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటివల తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ నియోజకవర్గంలో ప్రగతి నివేధన సభ విజయవంతమైన విషయం తెలిసిందే...... ఈ నివేధిన సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ హాజరై నియోజకవర్గ ప్రజలకు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రసంగిస్తు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్‌ను మూడోసారి అత్యధిక మేజార్టీతో గెలించి హ్యాట్రిక్ విజయం అందించాలని సభవేదిక నుండి బహిరంగంగా పిలుపునివ్వడం తెలిసిందే..... ఈ సభతో వచ్చే ఎన్నికల్లో గాదరి కిషోర్‌కూమారే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉంటారనే విషయాన్ని కేటిఆర్ తన ప్రసంగం ద్వారా ప్రజలకు స్పష్టంచేశారు...... దీంతో జిల్లాలో ఉన్న అధికార పార్టీ శాసన సభ్యులలో అత్యధిక మంది వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ అధినేత తమకు మళ్లి అవకాశం కల్పిస్తారలేదా అనే మిమాసాలతో కొట్టుమిట్టాడుతున్న విషయం విధితమే........ ఈ నేపథ్యంలో గాదరి కిషోర్ కూమార్ తిరుమలగిరి లో కేటిఆర్ సభను ఏర్పాటు చేసి ఆయన నోటితో వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్ అనే సంకేతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. దీంతో సెగ్మెంట్‌లో ఊహగానాలకు తెరదించినట్లు అయ్యింది...... గాదరి కిషోర్ అనుసరించిన పాలసీనే తాముకూడా అనుసరించి తమతమ సెగ్మెంట్లలో ముందస్తుగానే పార్టీ అగ్రనేతలతో సభను పెట్టించి తామే రాబోయే ఎన్నికల్లో కూడా బరిలోనున్న అభ్యర్థులమేనని చెప్పకేనే చెప్పించుకునేందుకు తహతహలాడుతున్నట్లు సమాచారం........ ఇదంతా ఒకెత్తైతే.... ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటికే అధికార పార్టీ ఎమ్మెల్యేలు కోందరు గ్రూప్ రాజకీయాలు, అసమ్మతి వర్గాలకు చెక్ పెట్టేందుకు మంత్రి కేటిఆర్ సభ ఎంతో ఉపయోగ పడుతుందనే ఆలోచనలో పడినట్లు అధికార పార్టీ అభ్యర్థులే చెవులు కొరుక్కుంటున్నారు...... అయితే కేసిఆర్ రహస్య సర్వేలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సెగ్మెంట్‌ల లీస్టును అధినేత వద్ద ఉండటంతో..

## ఎంపీపీని పరామర్శించిన మంత్రి



**పెన్‌పహాడ్, జూలై02(మనం న్యూస్):** సూర్యాపేటలోని డాక్టర్ రమేష్‌నాయక్ శివ జ్యోతి ఆర్థోపిటెక్ హాస్పటల్లో శనివారం సాయంత్రం పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మది బిక్షంకు కాలుకు కొంకి నారనికి ఆపరేషన్ చేయగా ఆదివారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆసుపత్రికి వచ్చి ఎంపీపీని పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కొలుకోవాలని తెలిపారు. పరామర్శించిన వారిలో పెన్‌పహాడ్ జడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, సూర్యాపేట జడ్పీటీసీ జీడి బిక్షం, సింగిల్ విండో ఛైర్మన్ వెంకన్న, సీతరాంరెడ్డి, జానకిరాంరెడ్డి, గుండు ప్రవళికప్రకాష్, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మామిడి పరందములు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు : మంత్రి

**సూర్యాపేట జూలై 02 మనం ప్రతినిధిః** రాష్ట్రం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో వైద్యరంగంలో అనేక విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని రాష్ట్రవిద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో డయాగ్నస్టిక్ హబ్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ...... సిఎం కేసిఆర్ తీసుకున్న చర్యలతో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. చిన్న చిన్న ఆరోగ్య పరీక్షల కొరకు పల్లె ప్రాంతాల నుండి పట్టణాలలోని ప్రైవేటు డయాగ్నస్టిక్ కేంద్రాలకు వెళ్లి డబ్బులు పెట్టాల్సిన పరిస్థితని, ఇప్పుడు పరిస్థితి లేదని పల్లె దవఖానాల వద్దకు వెళ్లి రక్త నమూనాలు ఇస్తే సరిపోతుందని తెలిపారు. టి డయాగ్నస్టిక్ హబ్ సౌకర్యాన్ని ప్రజలందరు వినియోగించుకోవచ్చున న్నారు. ఇందులో 134 వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇటివల కాలంలో మహిళల్లో బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్‌ల వంటి బారిన పడుతుండటాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి కేసిఆర్ క్యాన్సర్‌ను ముందుగా గుర్తించే మమోగ్రఫీ టెస్టులను కూడా తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌లో అందుబాటులోకి తెచ్చారన్నారు. అయితే టి డయాగ్నస్టిక్ హబ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పహార కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సమాజ ంలో తన వంతు సేవా కార్యక్రమాలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో సంవత్సరం




పాటు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని రోగులకు అల్పహారం అందించడం హర్షనీయమని అన్నారు. అనంతరం రోగులకు అల్పహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాశ్, ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి శంకర్, 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, దిలీప్ కూమార్, వెంకన్న, తదితరులు పాల్గోన్నారు.

# కేంద్రం ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి

**సూర్యాపేట టౌన్ జూలై 02 మనం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా ఇచ్చిన నిధులతోనే పేట అభివృద్ధి జరుగుతుందని బిజెపి నాయకులు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 20వ వార్డులో జన సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... సూర్యాపేటలో నీళ్లురాక వారం రోజులు కావోస్తుందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కోట్ల రూపాయాలతో ఖర్చుచే సి మిషన్ భగీరథ పథకంతో ప్రతి ఇంటికి నీళ్ల ఇస్తున్నామని గొప్పలు చెప్పుకునే మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఎందుకు ఏం మాట్లాడంలేదని విమర్శించారు. వేల కోట్లతో సూర్యాపేటను అభివృద్ధి చేశాం అని చెప్పుకునే వారికి పట్టణ ప్రజలకు మంచినీళ్లు ఇవ్వడం చేతకాదా అని ప్రశ్నించారు. గతంలో దేశంలోనే నెంబర్‌వన్‌గా పేరోందిన సూర్యాపేట ప్రతిష్టను నేటి పాలకులు దిగజారుస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పట్టణ అధ్యక్షుడు ఎండి అబిద్, జిల్లా ప్రధానకార్యదర్శి సలిగంటి



వీరేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జల వెంకట్‌రెడ్డి, ధనుంజయ్, పెనుగొండ రవివర్మ, మీర్ అక్బర్, పల్స మల్సూర్, తదితరులు పాల్గోన్నారు.

# పైపు లీకేజీతో మురికి నీరు

**ఆత్మకూర్ ఎస్ జూలై 02 మనం న్యూస్:** మండల పరిధిలోని గట్టకల్ గ్రామంలో త్రాగునీరు అందించే ట్యాంక్ వద్ద పైపు లీకై మురికినీరు ఏర్పడింది. గత నాలుగురోజులుగా ఈ పైపులైన్ ద్వారా లీకైన మురికి నీటిని గ్రామంలోని ప్రతి నివాసానికి సరఫరా అవుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి వెళ్లే నీటి పంపులైన్ లీకై అక్కడే ఉన్న బురదనీరు అదే పైపులైన్ ద్వారా గ్రామంలోకి వచ్చే నీరుతో కలుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురికినీటిని వినియోగించుకోలేక లబోదిబోమంటున్నారు. వెంటనే లీకేజిని గమనించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్‌చేశారు.



# మెరుగైన వైద్యం అందించాలి: బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు దేవేందర్ నాయక్

## ....మాస సుశీలమ్మను పరామర్శించిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ దేవేందర్ నాయక్

**చింతపల్లి జూలై 2(మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్)కు చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాస భాస్కర్ తల్లీ సుశీలమ్మకు అనారోగ్యం గురైకావడంతో పద్మావతీ మల్టీస్పెషాల్టీ ఆసత్రిలో చేర్చారు.ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు వడ్త్యే దేవేందర్ నాయక్ వెంటనే ఆస్పత్రికీ చేరుకోని సుశీలమ్మ పరామర్శించి ఆధైర్యపడవద్దని, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.ఆయన వెంట కాశగోని వెంకటయ్య, అంకం సుగుణసాగర్, శ్రీనివాస్, ప్రవీణ్, జమ్ముల వెంకటయ్యగౌడ్, అర్కపల్లి కృష్ణయ్య, కాశగోని లక్ష్మణ్, పాలకూర్ల కృష్ణయ్య, వనం గోపీ, బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.



# చేనేత వస్త్రాలను ఆదరించాలి

## - ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్లగొండ - జులై 2 (మనం న్యూస్ ) :** చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సూచించారు. ఆదివారం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో కళాభారతి చేనేత హస్తకళ మేళ ను స్థానిక మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి నిర్వాహకులు జెల్లా సత్యనారాయణతో కలిసి జ్యోతి ప్రజ్వలన నిర్వహించి చేనేత హస్తకళ మేలను ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంస్కృతిలో అంతర్భాగమైన చేనేతలు, హస్తకళలు శ్రమైక్య జీవనసౌందర్యానికి ప్రతీకలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత కలను ప్రోత్సహిస్తూ చేనేత కార్మికులను ఆదుకుంటుందని పేర్కొన్నారు. హస్తకలను ఆదరిద్దమని చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలన్నారు. కళాభారతి అధ్యక్షులు జెల్లా సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల రెండో తేదీ నుండి 19వ తేదీ వరకు ఈ హస్తకళ చేనేత జాబ్ మేళా కొనసాగుతుందని పట్టణ ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కోరారు. నెలలో పోచంపల్లి బెడ్ షీట్స్, డ్రెస్ మెటీరియల్స్ ,శారీస్,కళంకారి, ఖాది వస్త్రములు, మంగళగిరి చీరలు, బ్లౌజులు, మెటీరియల్స్, వరంగల్ టవల్స్, లుంగీలు, హైదరాబాద్ ఎంబ్రాయిడర్స్ చీరలు, గద్వాల్ చీరలు డ్రెస్ మెటీరియల్స్, జైపూర్ బెడ్ షీట్స్ టాప్స్ సర్ఫ్ , మధ్యప్రదేశ్ మహేశ్వరి కాటన్ చీరలు,చిన్నారుల ఫ్రాక్స్ స్కర్టుస్,మీరట్ ఖాధీ షర్టుస్ ,బెంగాలీ కాటన్ చీరలు లక్నో చికెన్ వర్క్ ,డిల్లీ సోఫా కట్ వర్క్, డోర్ కర్టన్స్,చిన్నారుల డ్రెస్సెస్ నైటీలు,చేబ్రోలు ఖాధీ వస్త్రాలు,



కొండపల్లి బొమ్మలు, ఏటి కొప్పాక బొమ్మలు, హైదరాబాదు మంచి ముత్యాలు, ఖాది గ్రామోద్యోగ్ ఆయుర్వేద ఔషధాలు, హైదరాబాద్ బంజారా ఉత్పత్తులు, లెదర్ బ్యాగ్ లు, జూట్ బ్యాగులు, ఇమిటేషన్ జ్యుయలరీ, అలంకరణ పుష్పాలు, వన్ గ్రామ్ గోల్డ్ ఆభరణాలు, గాజులు, మైసూర్ రోజ్ వుడ్ ప్యానల్స్, అగరబత్తీలు, వెదరు వేణువులు,షహరాన్ పూర్ ఉడెన్ లాకర్ వేర్, కళాత్మక ఆభరణాలు, గృహాలంకరణ వస్తువులు మొదలగున వస్తువులు ఈ హస్తకళ మేళలో అందుబాటులో ఉంచామని తెలిపారు. కౌన్సిలర్లు యమా కవిత దయాకర్, కళాభారతి సహాయ కార్యదర్శి శనిగరం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఎమ్మెల్యేల..... ఆత్రుత....!

**(మొదటి పేజీ తరువాయి)**

.. అవినీతి, అసమ్మతి, గ్రూపు రాజకీయాలు అధికంగా ఉన్న నియోజకవర్గాలలో అక్కడ శాసన సభ్యులు సభను ఏర్పాటు చేసి యువ నేత మంత్రి కేటిఆర్‌ను ఒప్పించేందుకు ఎవరికి వారే పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం....... ఇప్పటికే ఆయా నియోజకవర్గాలలోని నేతలు ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సభ ఏర్పాటు గురించి సలహాలు తీసుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి....... అధికనేత సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లకుండానే మంత్రి కేటిఆర్ సభకు హజరుకావడం అసాధ్యమైన పనిఅని కొందరు రాజకీయ పండితులు చర్చించుకుంటున్నారు......... ఇలా ఉమ్మడి జిల్లాలోనే కొన్ని సెగ్మెంట్‌లలో అధికార పార్టీ ఎమ్మెల్యేల పాచికలో ఫలితం కనిపిస్తుందోలేదో వేచి చూడాల్సిందే.

## ప్రైవేటు విద్య సంస్థలపై చర్యలు తీసుకోవాలి



**సూర్యాపేట టౌన్ జూలై 02 మనం న్యూస్:** అధిక పీజుల వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యసంస్థలపై చర్యలు తీసుకోవాలని బిసి విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు మహేష్ అన్నారు. ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. జిల్లా కేంద్రంలో పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తున్న ప్రైవేటు విద్యసంస్థలపై నియంత్రలేక పోవడంతో పేద విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. సంబంధిత అధికారులు ఇకనైన వీటిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తండు నగేష్, చరణ్, ప్రవీణ్, ప్రసాద్, చంద్ర శేఖర్, తదితరులు పాల్గోన్నారు.

## ఖమ్మం సభకు వెళుతున్న కాంగ్రెస్ నేతలు



**తిరుమలగిరి జూలై 02 మనం న్యూస్:** మండల కాంగ్రెస్ పార్టీ నేతలు ఖమ్మంలో జరుగుతున్న జన గర్జన సభకు ఆదివారం తరలివెళ్లారు. సభకు వెళుతున్నవారిలో మండల పార్టీ అధ్యక్షుడు వై నరేష్, వీరేష్, జుమ్మిలాల్, అమరేందర్‌రెడ్డి, ఆఫీజ్ తదితరులు పాల్గోన్నారు.

**జాజిరెడ్డిగూడెం, జూలై02(మనం న్యూస్):** ఖమ్మంలో జరిగే రాహుల్‌గాంధీ సభకు జాజిరెడ్డిగూడెం మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, లింగస్వామి, శ్రీను, రవి, నర్సి, సురేష్, యాకస్వామి, ఉపేందర్, అమీన్, శివ, శోభన్, నరేష్, కేసాని రాహుల్, కడారి నితిన్, ఉపేందర్, చరణ్ పాల్గొన్నారు.



## హుజూర్‌నగర్ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్‌నీ మార్చాలి



**హుజూర్‌నగర్,జూలై2,మనంన్యూస్‌:** హుజూర్‌నగర్ నియోజకవర్గ టీడీపీ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జ్ మార్చడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ కలవనున్నట్లు నల్గొండ పార్లమెంట్ అధికార ప్రతినిధి సోమగాని నరేందర్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో అన్ని మండలాల అధ్యక్షకార్యదర్శులు, నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాయకులందరూ ముక్తకంఠంతో నియోజకవర్గ ఇంఛార్జ్‌ని మార్చాలని, ఎక్కవో ఏదో లోపంతో మండవ వెంటకటేశ్వర్లు నియోజక వర్గ ఇంఛార్జ్‌గా నియమించబడ్డారని, నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు పూర్తిగా అసంతృప్తిగా ఉన్నారన్నారు. ఇట్టి విషయంలో పార్టీ అధిష్టానాన్ని కలిసి నియోజకవర్గ ఇంఛార్జ్‌గా సరైన వ్యక్తిని నియమించే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్వాయి రమేష్, బెల్లంకొండ రామజోగి, యలక వెంకటేశ్వర్లు, హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కే. అలీ, నేరేడుచర్ల మండల అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య, చింతలపాలెం మండల అధ్యక్షులు గోవింద్, మఠంపల్లి, గరిడేపల్లి,మేళ్ళచెర్వు మండలాల కార్యదర్శులు రావిరాల లింగయ్య, పోలగాని సురేష్, బ్రహ్మయ్య, నాయకులు పాతకోటి లింగారెడ్డి, పచ్చిపాల వెంకన్న, తిరుమలి, చిన్నపొంగు నాగరాజు, పశ్య సీతారాంరెడ్డి, టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధులు నందిపాటి సందీప్, ఉండేటి సతీష్, ఐల వెంకన్న, కొమరాజు అంజి, దొంతగాని సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామకోటీగీత యజ్ఞం

### ....ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి: ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్



**చింతపల్లి జూలై 2(మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్) వూరె యాదయ్య గార్డెన్స్‌లో ఆదివారం 29వ శ్రీరామకోటీ గీత యజ్ఞ కార్యక్రమం వూరె యాదయ్య ధర్మపత్నీ పార్వతమ్మ కుటుంబ సభ్యులఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో వేద బ్రాహ్మణులు దేరం భాస్కర్‌శర్మఆధ్వర్యంలో గణపతి పూజ, లక్ష్మీగణపతి సహిత మహాసుదర్శన యజ్ఞం అత్యంత భక్తి శ్రద్ధలతో చేశారు. విచ్చేసినభక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడువూరె లక్ష్మణ్ శ్రీదేవీ, వూరె శ్రీనివాస్ ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్, గొడుకొండ్ల గ్రామ సర్పంచి కొండూరి శ్రీదేవీ శ్రీనివాస్, వూరె పర్వతాలు, వాస ఆంజయ్య, వంగూరి శ్యాంసుందర్, నల్ల జనార్ధన్ రెడ్డి, మనాల శ్రీనివాస్, పాల్గొన్నారు.

## కేంద్రంలో, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



**నడిగూడెం, జూలై02(మనం న్యూస్)ః** రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వమేనని పందిరి వెంకట్‌రెడ్డి, మండల కార్యదర్శి వేపూరి సుదీర్ అన్నారు. ఆదివారం ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే జనగర్జన సభకు తరలివెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పది సంవత్సరాలుగా దేశంలో నరేంద్రమోడి, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు ప్రజలను పట్టిపీడిస్తున్నారని దేశ సందపను కుబేరులకు నరేంద్రమోడి కట్టబెడుతుంటే రాష్ట్ర సంపాదన కేసీఆర్ తన కుటుంబానికిదారాళంగా అప్పగిస్తున్నాడని నియంత పాలన తరిమి కొట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని మండిపడ్డారు. ఈకార్యక్రమంలో జి. లింగరాజు, ఎం. ప్రతాప్‌రెడ్డి, ఎస్‌కె రియాజ్, ఎస్‌కె రషీద్, మేరి, శ్రీరామ్, వంశీ, విజయ్, సాయి, మధు, వేనేష్, అరవిందు, మను, సన్నీ, రామకృష్ణ, వెంకన్న, చిలకమ్మ, లక్ష్మి, తిరుపతమ్మ, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి: బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు వడ్త్యే దేవేందర్ నాయక్

### ....వూరె యాదయ్య గార్డెన్స్‌లో దేవేందర్‌ను సన్మానించిన వూరె లక్ష్మణ్ కుటుంబ సభ్యులు



**చింతపల్లి జూలై 2(మనం న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలని బీఆర్‌ఎస్ రాష్ట్రయువజన నాయకులు వడ్త్యే దేవేందర్ నాయక్ అన్నారు. చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్) వూరె యాదయ్య గార్డెన్స్‌లో ఆదివారం 29వ శ్రీరామకోటీ గీత యజ్ఞం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొనిప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వూరె యాదయ్య కుటుంబ సభ్యులు దేవేందర్‌ను శాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షుడు వూరె లక్ష్మణ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు కాశగోని వెంకటయ్య, తక్కళ్లపల్లి మాజీ సర్పంచి అంకం సుగుణసాగర్, అంకం శ్రీనువాస్, ప్రవీణ్, జమ్ముల వెంకటయ్య గౌడ్, అర్కపల్లి కృష్ణయ్య, బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ, వనం గోపి, కాశగోని లక్ష్మణ్, కానుకూర్తి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి: శాసనమండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి



**చింతపల్లి జూలై 2(మనం న్యూస్):**చింతపల్లి మండలంలోని హోమంతాలపల్లి గ్రామ మాజీ సర్పంచి మధుసుధన్‌రెడ్డి ఆనారోగ్యగానికి గురై హైదరాబాద్ గ్లోబల్ ఆస్పత్రిలో చేశారు. ఈ విషయం తెలుసుకున్న శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆదివారం ఆయన్ను పరామర్శించి అతనికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు సహకరించాలన్నారు. ఆయన వెంట నసర్లపల్లి సర్పంచి సుమతిరెడ్డి, వర్కాల మాజీ సర్పంచి కిరణ్ కుమార్ రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు కాశగోని వెంకటయ్య, తక్కళ్లపల్లి మాజీ సర్పంచి అంకం సుగుణసాగర్, పాల్గొన్నారు.

## జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోలాటబృంధం మహిళలకు చీరల పంపీణీ



**గరిడేపల్లి,జూలై2,మనంన్యూస్‌ః** మండల పరిధిలోని పొనుగోడు గ్రామానికి చెందిన 45మంది కోలాట బృంధసభ్యులకు జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్, పొనుగోడు యూత్ సహకారంతో సర్పంచ్ జోగు సరోజినీ చేతుల మీదుగా రూ. 30వేల రూపాయల విలువైన చీరలను పంపీణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంతరించి పోతున్న జానపద కోలాటం కళలను జీవం పోయడం సంతోషకరమన్నారు. గ్రామంలో కొత్తగా కోలాటం నేర్చుకుంటున్న మహిళలను ఫౌండేషన్ కోశాధికారి జోగు ఆరవింద్‌రెడ్డి అభినందించారు. అనంతరం కోలాట బృంధం మహిళలు జోగు పిచ్చిరెడ్డి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలాటం మాస్టర్ కుర్రి వెంకన్న, రాంబాబు, సైదులు, రవి, జానీ, జాన్, షరీఫ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టాక్టర్ల పట్టివేత



**పాలకీడు,జూలై2,మనంన్యూస్‌ః** మండల పరిధిలోని మూసిఒడ్డు సింగారం గ్రామ శివారులోని మూసినది నుండి అక్రమంగా ఇసుకను మఠంపల్లి వైపు వెళ్తున్న 5ట్రాక్టర్లను ఆదివారం తెల్లవారుజామున మండల కేంద్రంలోని శివారులో గల ఇండియన్ ఆయిల్ బంక్ సమీపంలో పట్టుకోవడం జరిగింది. పట్టుకున్న ట్రాక్టర్లపై విచారణ చేయగా మండలంలోని మూసిఒడ్డు సింగారం గ్రామపంచాయితీ పరిధిలోని రోలవారిగూడెం గ్రామానికి చెందివిగా గుర్తించడం జరిగింది. ఆ ట్రాక్టర్లను పట్టుకుని వాటితో సంబంధిత యాజమానులపై కేసు నమోదు చేసినట్లు పాలకీడు ఎస్ఐ లింగయ్య తెలిపారు.

# కాంగ్రెస్ ప్రతిష్టాత్మక సభకు స్పందన కరువు..

## బయటపడిన వర్గ విభేదాలు!!

**మాడుగులపల్లి, జులై 2 ( మనం న్యూస్ ) :** మాడుగుల పల్లి మండల కాంగ్రెస్ లో వర్గ పోరు మరోసారి బయటపడింది. కర్ణాటక ఎన్నికల ఫలితాల జోరు మీద ఉన్న కాంగ్రెస్ పార్టీ, తెలంగాణలో అధికారంలోకి రావాలని ఆదివారం రాహుల్ సభను ప్రతిష్టాత్మంగా తీసుకున్నది. దరిద్రుని ఎవడు బాగు చేయలేడు, అదృష్టవంతుడ్ని ఎవడు నాశనం చేయనట్లు కాంగ్రెస్ వర్గం పోరు ఎందరు రాహుల్, సోనియా వచ్చిన బాగు చేయలేరా . పదవుల కోసం పోటీపడే నాయకులు ప్రతిష్టాత్మక సభకు జనాల్ని తరలించడంలో విఫలం అయ్యారు. మాడుగులపల్లి మండలం మూడు నియోజకవర్గాల పరిధిలో ఉండటం వల్ల సమన్వయం చేసే వాళ్లు లేకపోవడంతో కార్యకర్తలు అనిశ్చితికి లోనయ్యారు. నాయకులు రెండు వర్గాలుగా చీలి ఎవరికి వారు సొంత గ్రూపులు ప్రోత్సహిస్తున్నారని తెలుస్తుంది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ఉమ్మడి జిల్లాల్లో అధికారంలోకి రావడం కష్టమని ఆందోళన చెందుతున్నారు. ఇలాగే నాయకులు వర్గాలుగా ఉంటే ఉమ్మడి జిల్లాలో 12 స్థానాలు బిఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలుస్తుందని అనుకుంటున్నారు . కార్యకర్తలు బలంగా ఉండిన కూడా నాయకుల వల్లే కాంగ్రెస్ ఓటమి అని ఓ కార్యకర్త తెలిపారు. ఇదిలా ఉంటే మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ రెండు వర్గాలుగా చీలిపోవడం నాయకులు కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడంతో బిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని తెలుస్తుంది.

# రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ బీమా పథకాల మీద అవగాహన కల్పింస్తున్న గౌడి చర్ల సత్యనారాయణ



**మోత్కూర్, జులై 2 ( మనం న్యూస్ ) :** తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిశోర్ కుమార్ ఆదేశానుసారం.మోత్కూరు మండల కేంద్రంలో ఆదివారం అసంఘటితరంగానికి చెందిన డ్రైవర్స్ కార్మికులతో సమావేశం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ బీమా పథకాల మీద అవగాహన కల్పించిన బి.ఆర్. టి.యు నియోజకవర్గ బాధ్యులు గౌడి చర్ల సత్యనారాయణ గౌడ్ అనంతరం అయన మాట్లాడుతూ రవాణా రంగమును నమ్ముకొని జీవిస్తున్న లక్షలాది మంది డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2015 వ సంవత్సరంలో డ్రైవర్ ప్రమాద బీమా అనే సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింద నీ ఈ భీమా ద్వారా రోడ్డు ప్రమాదంలో ఎవరైనా డ్రైవర్ ప్రమాదవాశాతు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయలను తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న తరుణంలో తుంగతుర్తి గౌరవ శాసనసభ్యులు డా. గదారి కిశోర్ కుమార్ నియోజకవర్గంలో పనిచేస్తున్నటువంటి ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లు అందరికి ఈ ఇన్సూరెన్స్ మీద అవగాహన కల్పించి దశాదిశా నిర్దేశం చేసి వారిని చైతన్య పరుస్తూ రోడ్డు ప్రమాదంలో వ ం ర ణి ం చి న చాలామంది డ్రైవర్ల కుటుంబ సభ్యులకు ఈ భీమానందించి వారికి ఆర్థిక చేయూతను అందించి ఆదుకున్నారని అన్నారు అదేవిదంగా నియోజకవర్గంలోని అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి 16,436 మంది డ్రైవర్లకు ఎమ్మెల్యే గారి సహకారంతో ఇన్సూరెన్స్ అమౌంట్ను చెల్లించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఈ బీమా డ్రైవింగ్ లైసెన్స్ వాలిడిటీ మరియు బ్యాడ్జి నెంబర్ ఉన్న ప్రతి డ్రైవర్ సోదరుని కూడా వర్తిస్తుందని అన్నారు మన కోసం ఆలోచించే మంచి మనసున్న గొప్ప నాయకుడు మన ఎమ్మెల్యే గారేనని అన్నారు ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరూ యూనియన్ కు బలోపేతానికి పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ %డ% డ్రైవర్స్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షులు సామ నరేందర్ గుప్తా గౌరవఅధ్యక్షులు మునీరుద్దీన్ తండా శ్రీశైలం ప్రధాన కార్యదర్శి ఎండి జానీ భాష పట్టణ భవన నిర్మాణ అధ్యక్షులు బందెల శ్రీను పోలేపాక రాజేష్ తొట్ల ఐలయ్య ఖయ్యూం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన:జడ్పిటిసి పుల్లెంల సైదులు



**మాడుగులపల్లి , జూన్ 30 ( మనం న్యూస్ ):** మాడుగుల పల్లి మండల పరిధిలో సీత్యతండా గ్రామపంచాయతీ భవనానికి జడ్పిటిసి పుల్లెంల సైదులు జిల్లా కోఆప్షన్ సభ్యులు మోషన్ అలీ కలసి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ తండాలను గ్రామపంచాయతీలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. చిన్న చిన్న గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందినయంటే కేవలం బిఆర్ఎస్ పార్టీ సాధ్యమైంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిమ్మల నవీన్ రెడ్డి , మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, సర్పంచులు వాకుండతి సుధాకర్, పోరెడ్డి కోటిరెడ్డి, ఉపసర్పంచ్ రాయరపు వెంకన్న, ఎంపీటీసీ కత్తి కనకా రెడ్డి, అధికారి రాచూరి నరేష్ ఎంపీఓ రవికుమార్ పంచాయతి కార్యదర్శి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పల్లె గోపాల్‌గౌడ్ జన్మదిన వేడుకలు



**చింతపల్లి జూలై 2(మనం న్యూస్):** ఆదిభట్ల గ్రామవాస్తవ్యులు, ప్రముఖ రియల్ వ్యాపార వేత్త పల్లె గోపాల్ గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా మైసిగండి అమ్మవారి దేవాలయంలో ఆదివారం జరిపారు.ఈ మేరకు గౌడుకొండ్ల ఉప సర్పంచి కట్కూరి నారాయణగౌడ్‌తో పాలు పలువురు అక్కడికీ వెళ్లి గోపాల్ గౌడ్‌తో కేక్‌కోసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ....ఆయుఆరోగ్యంతో జీవితం కొనసాగించాలని దేవుణ్ణీ కోరుకోవడం జరిగిందన్నారు. గోపాల్ గౌడ్ సమాజంలోని ప్రతి ఒక్కరికీ సహాయం సహకారం అందించడం జరిగిందన్నారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో పడకంటి రాజుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు నేనావత్ సుమన్ నాయక్, మణీకంఠ ఫర్టీలైజర్ నిర్వహకులు కృష్ణ, నేనావత్ మోతీలాల్ నాయక్, పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోచం సోమయ్య



**మోత్కూర్, జులై 2 ( మనం న్యూస్ ) :** యాదగిరిగుట్టలో శుభం గార్డెన్ లో ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా పోచం సోమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో పద్మశాలి సమాజాన్ని ఐక్యతకు కృషి చేస్తూ రాజ్యాధికారంలో తమ వాటా కోసం వివిధ రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకొస్తానని హామీ ఇచ్చారు తమ నియామక నికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు గారికి ఉపాధ్యక్షులు కూరపాటి రాములు పోచం కన్నయ్య గుండు ప్రసాద్ వివిధ మండల అధ్యక్ష కార్యదర్శులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

## ఘనంగా కాటమయ్య దేవాలయం మొదటి వార్షికోత్సవం..



**మాడుగుల పెల్లి జూలై 2 (మనం న్యూస్ ):** మాడుగుల పల్లి మండల పరిధిలోని పాములపహాడ్ గ్రామంలో కాటమయ్య దేవాలయం మొదటి వార్షికోత్సవం వేముల పల్లి పిఎసిఎస్ జ్రరిపోత రాములు గౌడ్ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ సిబ్బంది కాటమయ్య దేవాలయం మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్రరిపోతుల శ్రీనివాస్ దేవాలయ కమిటీ అధ్యక్షుడు వేముల శంకర్ గౌడ్, శేష గాని లింగయ్య, దామెర్ల అశోక్, భూపతి వెంకన్న, జరిపోతుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఫ్యామిలినీ ఆదుకుంటాం..!

**– స్వయంగా పాడే మోసిన**

**– మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు**



**మిర్యాలగూడ జులై 02 (మనం న్యూస్) :**మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్ కు చెందిన బీ ఆర్ ఎస్ ముఖ్య నేత కుంచం వెంకన్న కుమారుడైన టీఎస్ఎస్పీ కానిస్టేబుల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.కాగా ఆయన అంత్యక్రియలకు మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు హాజరయ్యారు.స్వయంగా కానిస్టేబుల్ పాడేను మోశారు. ఫ్యామిలికి దైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.పేద మధ్య తరగతి ఫ్యామిలి నుంచి ఓ స్థాయికి ఎదిగి ఎంతో భవిష్యత్ కలిగిన సైదులు అనుకోకుండా మరణించడం బాధకం`మన్నారు .వారి ఫ్యామిలిని అన్ని విధాల ఆదుకుంటామన్నారు.ఈ కార్యక్రమములో మీసాల జగదీష్, కొత్త శ్రీనివాస్, ఖాదర్, రాంబాబు, రామ్ కుమార్, బాలు యాదవ్, జావిద్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాల ద్వారా విశ్వ బ్రాహ్మణులను ప్రగతి మార్గం వైపు ప్రయాణింపచేయాలి

## – బిబి నూనె వెంకట్ స్వామి

**చిట్యాల, జూలై2(మనం న్యూస్):**

విరాట్ విశ్వకర్మ పంచముఖాల నుండి మను, మయ, తృష్ట, శిల్పి, విశ్వజ్ఞ బ్రహ్మలు ఉద్భవించారు. 1)వీరిలో శివుడి వరంతో మనువు ద్వారా శనగ విశ్వ బ్రాహ్మణుడు ఉద్భవించాడు. ఇతను తత్వ శాస్త్రజ్ఞుడు. అయో శిల్పి. ఈయన విశ్వం లోనే మొట్టమొదట ఇనుమును కనుక్కుని వ్యవసాయ పనిముట్ల నుండి రాజుల ఆయుధాల వరకు చేసేవారు. 2) మహా విష్ణువు వరంతో మయుడి ద్వారా సనాతన విశ్వబ్రాహ్మణుడు ఉద్భవించాడు. ఇతను వ్యాకరణ శాస్త్రాన్ని సృష్టించి దరు శిల్పిగా అవతరించి వృక్షం కొయ్యలను చెక్కి గృహాలకు కావలసిన కిటికీ, తలుపుల వస్తు సామగ్రి, నాగళ్ళ నుండి యుద్ధ రథాల వరకు ఇతనే చేసేవాడు. 3) బ్రహ్మ వరంతో తృష్ట బ్రహ్మర్షి నుండి అహభూశన విశ్వబ్రాహ్మణుడు ఉద్భవించాడు. ఇతను ధర్మశాస్త్రాన్ని సృష్టించి, తామ్ర శిల్పిగా అవతరించి పంచలోహాలతో మానవుడి అవసరమైన పరికరాలను సిద్ధం చేశాడు. 4) ఇంద్రుడి యొక్క అంశతో దైవజ్ఞ శిల్పి ద్వారా ప్రత్నశ విశ్వబ్రాహ్మణుడు ఉద్భవించాడు. ఇతను మీమాంస శాస్త్రానికి అధిపతియై శిలా శిల్పిగా మారి దేశంలో అజంతా, ఎల్లోరా, కాకతీయుల కాలం నాటి సమస్త దేవాలయాలతో పాటు రామప్ప దేవాలయాలు, చివరకు యాదాద్రి దేవాలయాలతో సహా వీరే చెక్కారు. 5) సూర్యుడి అనుగ్రహంతో విశ్వజ్ఞ బ్రహ్మర్షి ద్వారా సువర్ణశ విశ్వబ్రాహ్మణుడు ఉద్భవించాడు. ఇతను వైద్య, జ్యోతిష్య శాస్త్రాలను సృష్టించిన స్వర్ణ శిల్పి. ముడి బంగారం నుండి రత్న వైఢూర్యాలను పొదిగింపజేసి బంగారు ఆభరణాలకు ఆద్యుడు. ఈ పంచ వృత్తులన్నీ రాచరిక రాజులు రాజ్యాల వరకు భోజనం పెట్టినా ప్రస్తుత ఆధునిక యాంత్రిక సమాజంలో చేతి వృత్తులన్నీ దెబ్బతిన్నాయి. రాచరిక కాలంలో బ్రహ్మాండమైన జీవనం సాగించిన విశ్వబ్రాహ్మణులు పైన పేర్కొన్న వృత్తులన్నీ పడిపోయి తీవ్రమైన దారిద్ర్యాన్ని, పేదరికాన్ని అనుభవిస్తున్నారు. ప్రస్తుత విశ్వబ్రాహ్మణులు వృత్తులు కోల్పోయి పట్టణాలకు వలసలు వెళ్ళి, రోజు కూలీలుగా, కాంట్రాక్ట్ లేబర్ గా, చిరు వ్యాపారులై చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారు. ఈ స్థితిలో విశ్వబ్రాహ్మణులంతా సంఘటితమై పోరాడి, నూతన పథకాలకూ, నూతన జీవన నేపథ్యం కోసం ఐక్యమై పోరాడి, సాధించాలి, ఆ క్రమంలోనే సూర్యాంశతో సువర్ణష విశ్వబ్రాహ్మణుడి సంతతిలో జన్మించిన మన తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి భగభగ మండే అగ్ని మంటల్లో ఆత్మబలిదానం చేసుకుని తెలంగాణను సాధించాడు. మారోజు వీరన్న విశ్వబ్రాహ్మణులతో పాటు బడుగు బలహీన వర్గాలన్నీ ఏక త్రాటి పైకి వచ్చి రాజ్యాధికారం సాధించాలన్నాడు. అటువైపు మన బలమైన అడుగులు పడాలని, విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి ఉద్యమిద్దామని" ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అన్నారు. చిట్యాలలోని భువనగిరి రోడ్డుపై గల పార్టీ ఆఫీస్ లో జరిగిన 'విశ్వబ్రాహ్మణుల' సమావేశానికి ముఖ్య అతిధిగా వీచ్చేసి మాట్లాడినారు. విశ్వబ్రాహ్మణుల సమస్యలన్నింటినీ చర్చించి, ఏకగ్రీవ తీర్మానాలను విడుదల చేశారు. సమావేశానికి చొల్లేటి ఓంప్రకాశ్ చారి, సంకోజు నరసింహా చారి, అందోజు మహేంద్రాచారి, గుంటోజు నరసింహా చారి లు అధ్యక్షవర్గంగా ఏర్పడి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వెల్దుర్తి భూషణాచారి, గట్టోజు అంజయ్య చారి, వెల్దుర్తి భూషణా చారి, గుంటోజు శంకరాచారి, చొల్లేటి శ్రీకాంతాచారి, చొల్లేటి నరసింహాచారి, అక్కినేపల్లి భీష్మాచారి, సంకోజు



బ్రహ్మాచారి, కొల్లోజు శ్రీకాంతాచారి, చొల్లేటి లక్మణా చారి, బైరోజు వెంకటేశాచారి, రాచకొండ మల్లాచారి, గుంటోజు బాబుచారి, మంగళగిరి మోహనాచారి, చెన్నుపాటి పూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

తీర్మానాలు

1) విశ్వబ్రాహ్మణుల దారిద్ర్య నిర్మూలనకు ప్రత్యేక పథకాలను తీసుకురావాలి. 2) విశ్వబ్రాహ్మణ ఫెడరేషన్ కు 10 వేల కోట్ల రూపాయలు కేటాయించాలి.

3) విశ్వబ్రాహ్మణులలో 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలి. 4) సెప్టెంబర్ 17 న విరాట్ విశ్వకర్మ జన్మదినాన్ని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా సెలవుదినాన్ని ప్రకటించాలి. 5) విశ్వబ్రాహ్మణుల యువజనులకు 10 లక్షల రూపాయల పూర్తి సబ్సిడీతో చేసే సహకారంతో కార్పెంటర్, జ్యూయలరీ షాపులను ప్రోత్సహించాలి. 6) వడ్రంగి వృత్తిదారులను అటవీశాఖ వేధింపుల నుండి కాపాడాలి. 7) విశ్వబ్రాహ్మణ పురోహితులకు ప్రభుత్వం వేతనాలను ఇవ్వాలి. 8) పుస్తె, మెట్టెలను జ్యూయలరీలలో అమ్మడాన్ని నిషేధించాలి. కంసాలి వృత్తిదారులను ప్రోత్సహించాలి. 9) బ్యాంకులలో అప్రైజర్లుగా స్వర్ణకారులను తీసుకోవాలి. 10) స్వర్ణ కారులను పోలీసుల వేధింపుల నుండి కాపాడాలి. 11) విశ్వబ్రాహ్మణుల ప్రతి కాలనీలో విశ్వకర్మ భవన్ ను నిర్మించాలి.

# అభివృద్ధి పేరిట దోపిడి చేసే సర్కార్ ను ప్రజాక్షేత్రంలో ఓడిస్తం

## మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ జులై 02 (మనం న్యూస్) :**

రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా అభివృద్ధి చేస్తుమన్నమని సాగునీటి ప్రాజెక్టు, రోడ్లు, ఇతర నిర్మాణాలను పేరిట ప్రజల సొమ్మును కమీషన్ల రూపంలో దోపిడి చేస్తున్న పెద్దలను ప్రజాక్షేత్రంలో నిలదీసి సర్కార్ ను ఓడిస్తామని మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మంలో తెలంగాణ జన గర్జన సభకు మిర్యాలగూడ నుంచి 100 కార్లు, 20 బస్సులలో 2 వేల మంది కార్యకర్తలు, లీడర్లు బయలుదేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రైతులకు పంట రుణమాఫీ చేయలేదని నేటికి డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేపట్టని బీఆర్ఎస్ సర్కార్ ను ప్రజలు విశ్వసించటం లేదన్నారు.ప్రధాన హామీలను పక్కనపడేశారన్నారు. దళిత బంధు స్కీంను ఇచ్చేందుకు మా నుంచి పార్టీ లీడర్లు డబ్బులు తీసుకున్నారని రోడ్లెక్కి లబ్ధిదారులే ధర్నాలను చేస్తున్న పరిస్థితి దాపరించిందన్నారు. భూకబ్జాలు, మైనింగ్ మాఫియా, ఇతర అక్రమాలకు కేరాఫ్గా మారిన బీఆర్ఎస్ కు రానున్న ఎన్నికల్లో



ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.జన గర్జనకు వెళ్లిన వారిలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్,పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,విక్రం తదితరులున్నారు.

# టీఎస్ ఎస్పీ కానిస్టేబుల్ దుర్మరణం

**మిర్యాలగూడ**

**జులై 02 (మనం న్యూస్) :**

బైక్ ను వెనుక నుంచి లారీ డీ కొట్టడంతో టీఎస్ ఎస్పీ(తెలంగాణ స్పెషల్ పోలీస్) దుర్మరణం పాలైన సంఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని అద్దంకిబినార్కట్ పల్లి ప్రధాన రహదారిపై ఆదివారం నల్లభీమ హొటల్ సమీపంలో చోటు చేసుకుంది.టూటౌన్ పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మిర్యాలగూడ పట్టణంలోని బాపూజినగర్ కు చెందిన ఆటో డ్రైవర్ గా వృత్తిని సాగిస్తున్న కుంచం వెంకన్న కుమారుడు కుంచం సైదులు(30) నల్గొండ 12 బెటాలియన్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు.ఈ క్రమంలో ఈ నెల 1వ తేదీన గ్రూప్ ఫోర్త్ పరీక్ష నిమిత్తం మిర్యాలగూడకు వచ్చాడు.ఉదయం విధులకు బైక్ పై నల్గొండకు బయలుదేరాడు.ఈ నేపథ్యంలో హైద్రాబాద్ వైపు వెళ్తున్న లారీ బైక్ ను డీ కొట్టింది ఈ ప్రమాదంలో సైదులు అక్కడికక్కడే మృతి చెందారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు.



# చండూరు ఎస్సైగా సురేష్

**చండూరు,**

**జులై 2 (మనం న్యూస్ ):**



చండూరు ఎస్సైగా ఉప్పు సురేష్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన గట్టుప్పల్ ఎస్సైగా విధులు నిర్వహించి చండూరు కు బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై నవీన్ కుమార్ సిఐ గా ప్రమోషన్ పై నాంపల్లి మండలానికి సర్కిల్ కు వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ చండూరు మండల పరిసర ప్రాంతాల ప్రజలు లాండ్ ఆర్డర్ గా ఏ సమస్యలు ఉన్న తనవంతుగా కృషి చేస్తానన్నారు. శాంతి భద్రత విషయంలో రాజీపడేది లేదన్నారు.

# బిజెపి పార్టీ వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది



**గుండాల, జులై 2 (మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ తెలిపారు ఆదివారం రోజున మండలంలోని బండ కొత్తపెల్లి వస్తా కొండూర్ నూనె గూడెం గ్రామాలలో మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా గడపగడప బిజెపి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పరిపాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజులలో బిజెపి పార్టీ డబుల్ ఇంజన్ సర్కారు వస్తేనే మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మరాఠీ బీరప్ప మదన్మోహన్ రెడ్డి గంగాపురం రమేష్ చంద్రశేఖర్ రామకృష్ణ నవీన్ పరుశరాములు అండాలు రాజు నాగిరెడ్డి పాల్గొన్నారు.

# చిట్యాల మండలం లోని కెమిస్ట్స్ మరియు డ్రగిస్ట్స్ అసోసియేషన్ సమావేశం



**చిట్యాల, జూలై 2(మనం న్యూస్):**

చిట్యాల మండలం లోని కెమిస్ట్స్ మరియు డ్రగిస్ట్స్ అసోసియేషన్ సమావేశం ఆదివారం వీజీఎస్ గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో తెలంగాణ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ నియమ నిబంధనలు అనుసరిస్తూ చిట్యాల మండలం లోని కెమిస్ట్స్ మరియు డ్రగిస్ట్స్ లు ముందుకు వెళు తున్నారని, చిట్యాల మండల కెమిస్ట్స్ మరియు డ్రగిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వల్లపు నరేందర్ అన్నారు.ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షుడు అంతటి అంజయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గంగారపు సత్యనారాయణ, కోశాధికారి కార్యంకొండ భాస్కర్, వైస్ ప్రెసిడెంట్ ఏనుగు శేఖర్ రెడ్డి,మరియు చిట్యాల మండల కెమిస్ట్స్ మరియు డ్రగిస్ట్స్ లు

## ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూర్(ఎం), జూలై 2 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కూరేళ్ళ గ్రామంలో బండారు గోపి మృతిచెందగా స్పోర్ట్స్ లవర్స్ యూత్ ఆధ్వర్యంలో యూత్ నుండి 6000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ చింతల ఆహల్యా బిక్షపతి ముదిరాజ్, సంఘం ఉపాధ్యక్షులు సోమనబోయిన నరసింహ, యూత్ సభ్యులు వడ్డేపల్లి సాయికుమార్, కందుల సంతోష్, సోమనబోయిన వినయ్, గుండ సోమప్ప, మారుపాక లోకేష్, వడ్డబోయిన అమర్నాథ్, సుధగాని కమల్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ రైల్వే స్టేషన్లో సదుపాయాల కల్పనకు చర్యలు..!

## – డోర్నకల్ టూ మిర్యాలగూడకు రైలు మార్గం శాంక్షనైంది – ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మిర్యాలగూడ జులై 02 మనం న్యూస్) :** రైస్ ఇండస్ట్రీస్ స్థాపనలో ఆసియా ఖండంలోని గుర్తింపు పొందిన వాణిజ్య, వ్యాపార కేంద్రమైన మిర్యాలగూడ నుంచి ఇతర రాష్ట్రాలకు రాకపోకలను సాగించే ప్రయాణికుల సంఖ్య పెరిగిందని,అందుకు అనుగుణంగా ఇక్కడి రైల్వే స్టేషన్లో సదుపాయాల కల్పనపై పార్లమెంట్లో చర్చకు తెచ్చి తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్ను సందర్శించారు. ప్రయాణికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడారు.పార్లమెంట్, రైల్వే ఉన్నతాధికారులపై దృష్టికి తీసుకరావటంతో ప్రస్తుతం మిర్యాలగూడ రైల్వే స్టేషన్లో చెన్నై, తిరుపతి, విశాఖ, నర్సాపూర్ ఎక్స్ప్రెస్లను నిలుపుదల చేస్తున్నారన్నారు. అదే విధంగా డోర్నకల్నుంచి కోదాడ, హుజూర్నగర్, నేరేడుచెర్ల మీదుగా మిర్యాలగూడ వరకు కొత్త రైలు మార్గానికి సూత్రప్రాయంగా శాంక్షనైనట్లు తెలిపారు. మేళ్లచెరువు, –మఠంపల్లి–,జాన్ పహాడ్, –విష్ణుపురం– రైల్వే ట్రాక్లో గూడ్స్ రైళ్లు నడుస్తున్నాయని ఈ ట్రాక్లో ప్యాసింజర్ ట్రైన్ల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.ఆయన వెంట డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, తమ్మడబోయిన అర్జున్, మహబూబ్ అలీ తదితరులున్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పడాల



**ఆత్మకూరు(ఎం), జూలై 2 (మనం న్యూస్):** మండలంలోని పల్లెర్ల గ్రామంలో నిరుపేద కుటుంబమైన ఉప్పరబోయిన శారదా భర్త ఉప్పరబోయినా వెంకటయ్య అనారోగ్య కారణంగా మృతి చెందారు. వీరి కుటుంబానికి బీజేపి రాష్ట్ర నాయకులు, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ సహకారంతో 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు పొడుగు వెంకటేశం, బూతు అధ్యక్షులు ఎదుల్లా మల్లారెడ్డి, లోడి బద్రి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు సోలిపురం నర్సింహ్మారెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు లోడి మణీకాంత్, బీజేపీ సీనియర్ నాయకులు వెంకన్న, చంద్రయ్య, యాదగిరి, గణేష్, శేఖర్, మధు, నవీన్, ప్రవీణ్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కలిసిన రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి

**మోత్కూర్, జూలై 2 (మనం న్యూస్):** పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను ఆదివారం రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర రావు కలిసి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు వద్ద ఆయిల్ ఫెడ్ జిల్లా కార్యాలయం ప్రారంభించటానికి అలాగే జిల్లాలో పామ్ ఆయిల్ ప్యాక్టరీ నిర్మాణం చేయాలని తలపెట్టిన సందర్భంగా నిర్మాణ పనుల శంకుస్థాపనకు రావాలని కోరారు ఈ నెల 14 న జిల్లాలోని అధికారులు,ప్రజా ప్రతినిధులు మరియు రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యేవిధంగా చూసి జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించుకుని,పామ్ ఆయిల్ ప్యాక్టరీ శంకుస్థాపన అనంతరం సమావేశం నిర్వహించి అదే వేదిక ద్వారా ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహిస్తామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కి వివరించారు ఈ కార్యక్రమంలోఆయిల్ ఫెడ్ ఎండీ సురేందర్,ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులున్నారు.



## ఎమ్మెల్యే నోముల నిధులతో నూతన పైప్ లైన్ పనులు శంకుస్థాపన

**హాలియా,జూన్ 30 ( మనం న్యూస్ ):**

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ అలీనగర్ గ్రామంలో లిఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ గారి నిధులతో రూ.2,00,000 తో నూతన పైప్లైన్ పనులను శంకుస్థాపన చేసిన లిరాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజేందర్రెడ్డి గారు, రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ యడవెల్లి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, కో ఆప్షన్ నెంబర్ చాపల సైదులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ అక్బర్ ఖాన్, మాజీ సర్పంచ్ ఆవుల సైదులు నాయకులు నాదెండ్ల వెంకటేశ్వర్లు,మోసినలి, మహమూద్ అలీ, అన్వర్ ఖాన్, అంజద్ ఖాన్, పిట్టల శ్రీను, యాకుబ్,వజ్జ కొండల్, హబీబ్, మహబూబ్ అలీ, హాజి, సర్వర్,మర్రి మధు, జావీద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల సమైక్య రాష్ట్ర అధ్యక్షునిగా మాచర్ల బిక్షపతి ముదిరాజ్

**భువనగిరి, జూలై 2 (మనం న్యూస్):** సికింద్రాబాద్ లోని అమృతవాణి ఫంక్షన్ హాల్ లో ఆదివారం కెప్టెన్ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో 33 జిల్లాల తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. నూతనంగా రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ మాజీ కల్నల్ మాచర్ల బిక్షపతి తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా మాజీ సైనికులు శాలువాగప్పి ఘనంగా సన్మానించారు.



## ప్రజావాణి రద్దు

**భువనగిరి, జూలై 2 (మనం న్యూస్):** సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతున్నందున ఆరోజు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం లేదని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదుదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా ఆయన ప్రకటనలో కోరారు.

## పాల ఉత్పత్తిదారుల సంఘం కమిటీ ఎన్నిక

**ఆత్మకూరు(ఎం), జూలై 2 (మనం న్యూస్):** మండలంలోని కోరటికల్ గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సంఘం కమిటీ నిర్మాణం చేయడం జరిగింది. అధ్యక్షులుగా శ్రీరాముల భవనాబుషిని ఎన్నుకోవడం జరిగింది. డైరెక్టర్లుగా పెద్దిరెడ్డి సుధాలక్ష్మి, కట్టెకోల చిన్న యాదయ్య, పన్నాల ఎల్లారెడ్డి,కొమురెల్లి మంగారెడ్డి, చుంచు మల్లయ్, చిన్నం కైలాసం, చిన్నం ముత్యాలు, చిరబోయిన ఎల్లమ్మ,లగ్గాల శంకరయ్య లను ఎన్నుకోవడం జరిగింది.



# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

## –రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు

**నల్లగొండ – జులై 2(మనం న్యూస్):** రోగులకు మెరుగైన వైద్యం అందించి ప్రజల మన్ననలు పొందాలని ఐయంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు అన్నారు.నల్లగొండ పట్టణం లోని ప్రకాశం బజార్లో నూతనంగా ఏర్పాటుచేసిన రాకేష్ చెస్ట్ అండ్ జనరల్ హాస్పిటల్ ను ఆదివారం ఐఎంఏ నీలగిరి బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ సుచరిత, హాస్పిటల్ నిర్వాహకులతో కలిసి వారు ప్రారంభించారు.అనంతరం రాకేష్ చెస్ట్ జనరల్ హాస్పిటల్ డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వైద్యరంగంలో నల్గొండ పట్టణంలో వైద్య సేవలు అందిస్తూ ఇప్పుడు నల్గొండ పట్టణంలో ప్రకాశం బజార్ బొట్టుగూడలో అత్యాధునిక సౌకర్యాలతో నూతనంగా హాస్పిటల్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. నల్లగొండ పేద ప్రజల దృష్ట్యా వారికి అతి తక్కువ ధరలతో అనుభవజ్ఞులైన డాక్టర్లతో చాతి నొప్పి, దమ్ము, ఆయాసం, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులకు అనుభవా కలిగిన డాక్టర్లతో ప్రత్యేకంగా వైద్యం అందించడం మా ప్రత్యేకత అని అన్నారు. రాకేష్ చెస్ట్ జనరల్ హాస్పిటల్ ను ప్రజలు సద్వినియోగ పరుచుకొని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎల్ రాజిరెడ్డి, సీనియర్ రేడియాలజిస్ట్ కామినే డాక్టర్ మూర్తి, డాక్టర్ సిహెచ్ రాకేష్, డాక్టర్ పి చాతుర్య , డాక్టర్ శ్రీకాంత్ వర్మ నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ బాబా, కౌన్సిలర్ వట్టిపల్లి శ్రీనివాస్, మొహమ్మద్ హాలీ, శమ్ము, అత్తర్,మోయిన్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

